**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.19-06-2017.**

**<u>ప్రమాదవశాత్తు చెట్టు కోమ్మ విరిగి పడి మృతి చెందిన బాలుడు కుటుంభాన్ని పరామర్శ</u>**

సత్యన్నారాయణపురం, తిరుమలవారి వీధిలో నివాసం వుంటున్న చావల శ్రీనివాస చక్రవర్తి ఫ్యాన్సీషాపు నడుపుకుని జీవిస్తాడు, వీరికి ఇద్దరు మగపిల్లలు సంతానం, వీరి రెండవ కుమారుడు అయిన చావల శ్రీహర్ష (12 సం॥) విజ్ఞాన్ విహార్ స్కూల్నందు 8వ తరగతి చదువుచున్నాడు. ఈ రోజు ది.19.06.2017వ తేది ఉదయం తన తల్లి పాల ప్యాకేట్స్ తీసుకు రమ్మనగా తన సైకిల్ పై పాల ప్యాకేట్స్ తీసుకు రావడానికి వెళ్ళగా కొమ్ముువారి వీధిలో గల శిశువిద్యామందిరం ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్న చెట్టు కొమ్మ ప్రమాదవశాత్తు విరిగి ఆ బాలుడి మీద పడగా ఆ బాలుడు మృతి చెందాడు.

ఈ క్రమంలో తన కుమారుడు మృతి చెందినా తన నేత్రాలను సమాజాన్ని చూడాలి అనే ఉద్దేశ్యంతో ఆ బాలుని తల్లి దండ్రులు అంత ధు:ఖంలో ఉండి కూడా ఆ బాలుని నేత్రాలను దానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు మృతి చెందిన శ్రీహర్ష (12 సం॥) కుటుంబాన్ని సందర్శంచి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ గారు మాట్లాడుతూ కుమారుడు చనిపోయిన ధు:ఖంలో ఉండికూడా తన కుమారుని నేత్రాలు దానం చేసినందుకు గాను ఆ బాలుని తల్లి దండ్రులను అభినందించినారు. ప్రమాదవశాత్తు చనిపోయిన శ్రీహర్షకు శ్రద్ధాంజలి ఘటించారు.

---xx---